## మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు అభినందనీయం
### -వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**న్యాల్‌కల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు మారుమూల గ్రామంలో మల్టి స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించడం అభినందనీయమని ఆసుపత్రి నిర్వాహకులు, పంచవటి క్షేత్రం వ్యవస్థాపకులు, సకల మత స్థాపిత సద్గురువు కాశీనాథ్ బాబాను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్‌రాజనర్సింహా కొనియాడారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామ శివారులో మంజీర నది తీరంలోని పంచవటి క్షేత్రం ఆవరణలో ఏర్పాటు చేసిన కాశీనాథ్ బాబ మల్టిస్పెషాలిటీ ఆసుపత్రిని మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ప్రయివేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ కాశీనాథ్ బాబ, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉజ్వల్‌రెడ్డి, మహ్మద్ తన్వీర్, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే
## బిఆర్ఎస్ నాయకుల ధర్నాలు

**బెజ్జంకి, ఆగస్టు 18,ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజారంజకపాలనను సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకకే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నాల పేరుతో ప్రజలను పక్కదోవ పట్టించేందుకు పూనుకున్నారని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు మాంకాళి ప్రవీణ్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రైతు రుణ మాఫీని మూడు దశల వారిగా అమలు పరిచారని కొన్ని సాంకేతిక కారణాల వలన కానీ రేషన్ ఆధార్ లింక్ పోవడంవలన కాని కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదని దానిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసరాగా చేసుకొని రైతులకు మాయమాటలు చెప్పి ధర్నాలకు ఉసిగొలపడం సిగ్గు చేటన్నారు. రుణామాఫీ కానీ రైతుల కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుందన్నారు.అర్హులైన ప్రతి రైతుకు రుణా మాఫీ అవుతుందన్నారు. రైతులను తప్పుదొవ పట్టించే నాటకాలను బిఆర్ఎస్ నాయకులు ఆపాలని హెచ్చరించారు.


దామోదర్ రాజనర్సింహాకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నేతలు

## మంత్రి దామోదర్ రాజనర్సింహాకు ఘన స్వాగతం

**జహీరాబాద్, ఆగస్టు 18,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలంలోని హుమ్నాబాద్, రాఘవాపూర్ గ్రామ శివారులో పంచవటి క్షేత్రంలో మల్టిస్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వెళుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహాను జహీరాబాద్ సమీపంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహాను నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ ఉజ్వల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ టిస్ ఐడిసి చైర్మన్ ఎండి తన్వీర్, నాయకులు కే భీమయ్య, న్యాయవాది గోపాల్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రొ॥ కోదండరాంను కలిసిన ఉద్యమకారులు


ఎమ్మెల్సీ కోదండరాంను కలిసి పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** గవర్నర్ కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొ॥కోదండరాంను హైదారాబాద్‌లో ఆదివారం ఉద్యమకారులు, తెలంగాణ జనసమితి నాయకులు మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జన సమితి జిల్లా కో-కన్వీనర్ అందె ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యమకారుల పోరాటం మరవలేనిదన్నారు. రానున్న రోజుల్లో ఉద్యమ కారులను గుర్తించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి రావడం పట్ల తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఉద్యమకారునికి సరైన గుర్తింపు ఇచ్చిన ప్రభుత్వానికి జిల్లా ప్రజల పక్షన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారులు మదుసూధన్‌రెడ్డి, రాజు, ఎల్లయ్య, గౌసొద్దీన్, శంకర్, జనసమితి నాయకులు కిసర స్వామి, శ్రీధర్,రాజుకుమార్ ఉన్నారు.

## రుణమాఫీ మంజూరు కాలేదంటూ
## రైతులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు ఆందోళన


రోడ్డుపై ఆందోళన చేస్తున్న రైతులు

**బెజ్జంకి, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన రుణమాఫీ పథకం పూర్తి స్థాయిలో రైతులకు మంజూరు కాలేదంటూ ఆదివారం ఆయా గ్రామాలకు చెందిన రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోటపల్లి గ్రామంలో గల రాజీవ్ రహదారిపై బైటాయించి ధర్నా చేపట్టారు. రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డుపై బైటాయించడంతో కిలో మీటరు మేర వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు బోయినిపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీని అమలుపరచామని ప్రగాల్బాలు పలుకుతున్నారని రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో నైనా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసిన దాఖాలలు లేవని..కేవలం కొంత మందికి మాత్రమే రుణమాఫీచేసి అందరికి చేశామనడం విడ్డూరంగా ఉందన్నారు. రుణమాఫీకి 26 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించి కేవలం 17,993 కోట్లను మాత్రమే రణమాఫీ చేసిందని రుణమాఫీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం దోపిడికి పాల్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన రైతులకు రుణా మాఫీ అమలు చేయాలన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసే వరకు రైతుల పక్షన ఆందోళనలో చేస్తామన్నారు. రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, కచ్చు రాజయ్య, హనుమండ్ల లక్ష్మారెడ్డి, ముక్కిస తిరుపతిరెడ్డి, దేవయ్య,

18జీజేఎల్2: ఓటు హక్కును వినియోగించుకుంటున్న గాడిపల్లి భాస్కర్

## ప్రశాంతంగా ముగిసిన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో ఆదివారం నిర్వహించిన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు గజ్వేల్ పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో ప్రశాంతంగా జరిగాయి. గజ్వేల్ డివిజన్ పరిధిలోని 8 మండలాలకు చెందిన పద్మశాలి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 682 మంది ఓటర్లకు గానూ 410 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 60.1 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఈ సందర్భంగా గజ్వేల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవులపల్లి రాజారాం, సంఘం నాయకులు స్వర్గం రాజేశం, తాడేపల్లి శ్రీనివాస్, దేవదాస్‌లు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని పోలింగ్ కేంద్రంలో ప్రశాంతంగా జరిగిందని ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు ఎవరు గెలిచినా సిద్దిపేట ప్రాంతానికి చెందిన వారే అని అన్నారు. ఎన్నికలకు సహకరించిన పద్మశాలి ఓటర్లు అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గాడిపల్లి శ్రీనివాస్, కమిటీ సభ్యులు సబ్బని నరేష్, ప్రేమ్‌కుమార్, గాడిపల్లి శ్రీనివాస్, తలకొక్కుల రాజేశం, విజయ్, సత్యనారాయణ, గుండు లక్ష్మణ్ పాల్గొన్నారు.


ఓటు హక్కును వినియోగించుకుంటున్న గాడిపల్లి భాస్కర్



సింగూరు ప్రాజెక్టు ఆయకట్టులో ముదిరిపోయిన వరి నారు, నీళ్ల లేక వెలవెల బోతున్న సింగూరు కాలువ దృశ్యం

# ఎడుమకాలువ నీటి విడుదలకు రైతుల ఎదురుచూపులు

**చౌటకూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మహారాష్ట్ర బీడ్ జిల్లా పటోదా తాలుకా పర్వతశ్రేణీ గ్రామంలో జన్మించి కర్ణాటక రాష్ట్రం మీదుగా తెలంగాణలోకి ప్రవహిస్తున్న మంజీరా నదిపై నిర్మించిన సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి ఆశించిన స్థాయిలో వరద నీటి ప్రవాహం లేక మంజీరా ప్రాజెక్టు వెలవెలబోతోంది. నైరుతి రుతుపవనాలు ముందుగా వచ్చినా వాతావరణ పరిస్థితుల కారణంగా ఆశించినస్థాయిలో వర్షాలు పడలేదని తెలుస్తోంది. సింగూరు ప్రాజెక్టు నుంచి ఇప్పటివరకు సేద్యానికి సాగునీటి సరఫరా కాలేదు. ప్రధానమైన ఎడమ కాలువ ద్వారా నీటిని వదలాలని ఎదురు చేస్తున్నారు.

**వరి నాటుకు అదును దాటుతోంది...**

వరినాటు సీజన్ అదును తాటి దాటుతుండటంతో అన్నదాతల్లో కలవరం మొదలయింది. ప్రాజెక్టులో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేక ప్రధానమైన ఎడమ కాలువకు గ్రావిటీ ద్వారా నీటిని వదిలే పరిస్థితి లేదు. ఉన్న నీటిని ఎత్తిపోతల ద్వారా సరఫరా చేస్తారేమో అన్న ఆశలో ఉన్న రైతన్నలపై ప్రాజెక్టు అధికారులు చన్నీళ్లు చల్లారు. బోరు, బావుల వద్ద నీరు లేక వరి నారు ఉపందుకోగా ఎడుమ కాలువపై ఆధారపడిన రైతులు సైతం నీటి కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా కల్పించుకుని ఎత్తిపోతల

## వానాకాలంలోనూ నిండని మంజీరా ప్రాజెక్టు


సింగూరు ప్రాజెక్టు దృశ్యం

ద్వారా సింగూరు జలాలను సేద్యానికి అందేలా చేయాలని రైతులు వినతి చేస్తున్నారు. ప్రాజెక్టులో ఉన్న ప్రస్తుత నీటి నిల్వలను తక్కువ మోతాదులో జలాలను సరఫరా చేస్తే వరి నాట్లను చేసుకుంటామని రైతులు ఆశిస్తున్నారు. గత సంవత్సరం కెలాన్ కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు, కానీ ఇప్పుడు నీటి విడుదల చేయకపోవడంతో భూములు పర్యలు వాస్తున్నా యని రైతులు ఆవేదన చెందుతున్నారు. సింగూరు ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 391 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. గురువారం నాటికి నీటి నిలువ క్రమంగా తగ్గిపోయింది. మంజీరా నది తీర ప్రాంతాల్లో కురుస్తున్న వానలకు ఈ వరద వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 523.600 మీటర్లకు 29.917 టీఎంసిలు కాగా 519.990 మీటర్లకు 14.891 టీఎంసిల నిటి నిలువ ఉన్నది.

# అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపం

**సంగారెడ్డి బ్యూరో ఆగస్టు 18 ,ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో (పిఎసిఎస్) రుణాలు తీసుకున్న రైతులకు, సంబందిత అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారింది. రుణాలు తీసుకున్న రైతుల వివరాలు ప్రతియేటా అప్‌డేట్ చేయాల్సి ఉండగా,అవేవి పట్టించుకోకపోవడంతో ప్రభుత్వం ఇస్తున్న రైతురుణ మాఫీ పోందలేక పోతున్నారు.పిఎసిఎస్ సంఘాలలో రుణాలు ఇచ్చిన సమయంలో నమోదు చేసిన రైతుల పేర్లు,ప్రస్తుతం ఆధార్‌కార్డులలో ఉన్న పేర్లలో ఒక్కఅక్షరంతేడాఉన్నా,ఇంటిపేర్లులో తేడాలు ఉండటంతో రుణమాఫీకు అన్హర్హులుగా మారుతున్నారు. గతంలో రైతుల పేర్లను కొందరు అధికారులు సక్రమంగా నమోదచేయక పోవడంతో అవేపేర్లు ఇప్పుటికి కొనసాగుతున్నాయి. జాతీయ బ్యాంకుల మాదిరిగా, ఖాతదారుల ఇకేవైసి ఎప్పటికప్పుడు చేస్తున్నట్లుగా, సహకార సంఘాల బ్యాంకులలో కూడ ఎప్పటికప్పుడు ఇకెవైసి చేయాలని ఉన్నాతాదికారుల నుండి, సూచనలు వచ్చినప్పటికి అవేవి పట్టించుకోకుండా, కొందరు అదికారులు మొద్దునిద్రలో ఉండటంతో, ఆదార్‌కార్డుకు సంబందంలేని పేర్లు ప్రభుత్వరుణమాఫీ కొరకు పంపించిన,జాబితాలో చేర్చి పంపడంతో,రైతుల వద్దప్రస్తుతం ఉన్న పేర్లకు సరితూగకపోవడంతో, రుణమాఫీ పోందలేక పోతున్నారు.ప్రభుత్వ సూచనలు పాటించి ఉంటే

## నిర్లక్ష్యం వీడని అధికారుల పనితనంతో రైతులకు అందని రుణమాఫీ



సంగారెడ్డిలోని డిసిసిబి బ్యాంకు

ఇప్పుడుఎదుర్కుంటున్న సమస్యలు ఎదురయ్యేవి కావంటున్నారు రైతులు.చేతులు కాలినంక అకులు పట్టుకున్నట్లు అన్న సామేతలాగా,నిద్రనుండి లేచిన అదికారులు, రైతుల నుండి ఇప్పుడు ఆదార్‌కార్డులను సేకరించి ప్రభుత్వంకు పంపుతున్నారు.వాటిని పట్టించుకునేది ఎప్పుడు, మాకు రుణమాఫీ వచ్చేది ఎప్పుడు అని,రైతులు ప్రశ్నిస్తున్నారు.ఉమ్మడి మెదక్‌జిల్లాలోని మెదక్,సంగారెడ్డి,సిద్దిపేటజిల్లాలో 83 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి.వాటిలో 57వేల500 మందిరైతులకు, 451కోట్లు రుణాలను ఇచ్చారు.ఉమ్మడి మెదక్‌జిల్లాలో ఇకెవైసి నమోదు చేయని రైతుల సంఖ్య 2300 మంది వరకు ఉన్నది.ఈవిషయమై మెదక్ డిసిసిమి సిఇఒ శ్రీనివాస్‌ను ఫోన్లో సంప్రదించగా ఆయన స్పందించలేదు.

# పోరాట యోధుడు సర్వాయి పాపన్నగౌడ్

## ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కులం, మతం, జాతి విభేదాలు లేకుండా ఒక సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్బంగా జిల్లా కేంద్రంలోని పాపన్న విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలాచారని తెలిపారు. గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడు పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా చేయాలని నిర్ణయించారని తెలిపారు. కెసిఆర్ ప్రభత్వం గీతా కార్మికులకు చెట్టు పన్నులు రద్దు చేస్తూ,సొసైటీలను పునరుద్దరణ చేసి వైన్స్‌లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించి గౌడ సంక్షేమానికి కోసం కృషి చేశారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కల్లు డిపోలమీద దాడులు,అక్రమ కేసులు పెట్టి గీతా కార్మికులను వేధిస్తుందన్నారు. గీతా కార్మికులను వేధించడం మానుకోవాలన్నారు.అంతకు ముందు జెండా ఊపి గౌడన్నల ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో పల్లె బాలకిషన్‌గౌడ్, మరుపల్లి శ్రీనివాస్‌గౌడ్, వినోద్‌గౌడ్, సాయిగౌడ్, రంగధాంపల్లి శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌గౌడ్, శేఖర్‌గౌడ్, భాస్కర్ గౌడ్, సునీల్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్, కనకయ్యగౌడ్, శంకర్ గౌడ్, అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న హరీష్‌రావు

అనంతరం తన్నీరు హరీష్‌రావును గౌడ సంఘం ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

**బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో...**

సర్వార్ సార్వాయి పాపన్నగౌడ్ గొప్ప పోరాట యోధుడని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. ఆదివారం జిల్లా బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సర్వార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి ఉత్సవాలలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని సర్వార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోయందన్నారు. కార్యక్రమంలో బిసిసంక్షేమశాఖ అధికారి జగత్ కుమార్‌రెడ్డి, గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

**నంగునూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్బంగా నంగునూర్‌లో ఆదివారం మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. సర్వార్ సర్వాయి పాపన్నగౌడ్ అందరికీ ఆదర్శమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ కులస్థుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

## ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు
### -నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ క్రాంతి

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాపన్నగౌడ్ 374 జయంతి వేడుకలను వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ మల్లూరు క్రాంతి, పరిశ్రమల మౌలికవసతి సదుపాయాల కల్పనల చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ 1650 ఆగస్టు 18న వరంగల్ జిల్లా (ప్రస్తుతం జనగాం జిల్లా) స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండలో గౌడ కుటుంబంలో జన్మించి బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొదటి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ 12 మందితో ఏర్పాటు చేసిన సైన్యంలో 12వేల మంది సైనికులను తయారు చేసిన వీరుడు పాపన్నగౌడ్ అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ రాణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గౌడ సంఘం నేతలు ఆశన్నగౌడ్, రమేష్ గౌడ్, నక్క నాగరాజుగౌడ్, ప్రభుగౌడ్, ఆయా సంఘాల నాయకులు కోన వేణుమాణిక్యం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగించాలి
### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, చిత్రంలో గౌడ సంఘం నాయకులు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 18 ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమవేశ మందిరంలో సర్దార్ సార్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శమని, వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహానీయుల జీవిత చరిత్ర పోరాట పటిమ, నాయకత్వ లక్షణాలు నేటి యువతరానికి అవగతం కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేద కుటుంబంలో పుట్టి గొప్ప నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని ప్రజలను పీడిస్తున్న జమీందారుల నుంచి విముక్తి కలిగించారన్నారు. మహానీయుల ఆశయాలను స్మరించుకుంటూ మంచి సమాజ నిర్మాణానికి పాటుపడాలని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మహానీయుల చరిత్రను నేటి సమాజానికి తెలియజెప్పడం జరుగుతుందన్నారు. అంతకుముందు మెదక్ పట్టణంలోని రేణుకా మాత ఆలయం దగ్గర సంబంధిత గౌడ సంఘం నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజుగౌడ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కృష్ణగౌడ్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణగౌడ్, శ్రీణివాస్, ముత్యంగౌడ్, మాజీ కౌన్సిలర్ శేఖర్‌గౌడ్, బీసీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి
### ప్రధాన రోడ్డుపై లోతైన గుంత
### ప్రమాద హెచ్చరిక బోర్డు లేకపోవడంతో ప్రమాదాలు

**దుబ్బాక, ఆగస్టు 18, ప్రభాతవార్త :** రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగానే నిండు ప్రాణం బలైన సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి జరిగింది. కుటుంబీకులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గంభీరావుపేట మండలం శ్రీగాద గ్రామానికి చెందిన బండెల దేవరాజు(40) భార్య రజిత పిల్లలతో కలిసి సిద్దిపేటలో జీవనం కొనసాగిస్తున్నారు. దేవరాజు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం సిద్దిపేట నుంచి స్వగ్రామమైన శ్రీగదకు వెళ్లే క్రమంలో రాత్రి 11 గంటల సమయంలో భూంపల్లి మండలం పరిధిలోని చిట్టాపూర్ గ్రామ శివారులో ప్రధాన రహదారి మరమ్మతులో భాగంగా రోడ్డుపై లోతైనా గుంత తీయడంతో గుర్తించలేని వాహనాదారుడు ప్రమాదవశాత్తు లోతైనా గుంతలో పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే దేవరాజు మృతి చెందాడని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు అంటున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు భూంపల్లి ఎస్ఐ హరీష్ తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఉపాధ్యాయిడి మృతి

**జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** దైవ ప్రార్థనకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఉపాధ్యాయురాలు దైవ సన్నిదికి చేరిన సంఘటన ఆదివారం పట్టణంలోని అల్లీపూర్ దర్గా, జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ ఎం కాశీనాథ్ కథనం ప్రకారం... అల్లీపూర్ నుంచి టీవీఎస్ స్టార్ సిటీ ద్విచక్ర వాహనంపై మేస్త్రి బాబుతో కలిసి రిటైర్డ్ ఉపాధ్యాయిని మొల్గేరి సువర్ణ (76) వెళుతున్న క్రమంలో ఐఓసి పెట్రోల్ బంక్ ముందర కర్ణాటక డిపోకు చెందిన ఆర్టీసి బస్సు వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీకొందన్నారు. ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇరువురు కింద పడిపోగా సువర్ణ తలపై నుంచి బస్సు పోవడంతో సువర్ణ అక్కడికి అక్కమే మృత్యువాడ పడింది. మృతురాలి కుమారుడు భూషణ్ దీపక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.


అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు(ఇన్‌సెట్‌లో అమ్మవారు)

## దుర్గమ్మ తల్లి చల్లగా చూడమ్మా...

**పాపన్నపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి భక్తులు చేరుకోవడంతో ఆలయ పరిసరాలను అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి బోనాలు, ఒడిబియ్యం సమర్పించి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కల్గకుండా ఈఓ కృష్ణప్రసాద్, ఆలయ సిబ్బంది రవి వీర్ కుమార్, సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్‌లు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం


పూజలోపాల్గొన్న మున్సిపల్‌చైర్మన్ పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులు

**అమీన్‌పూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీదుర్గా భవాని నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ వినాయక స్వామి, శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు వేద మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు, తుమ్మల ప్రసన్న ప్రతాప్‌రెడ్డి, నల్ల సరిత సత్యనారాయణరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కోఆప్షన్ షభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, నల్ల మాధవరెడ్డి, కొండకల్ల శ్రీనివాస్, ఏళ్లకొండ మహేందర్, నల్ల గోవర్ధన్‌రెడ్డి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ స్థాయికి తెలియజేసిన ధీరుడు శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్


సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కొల్చారం, ఆగస్టు18 ప్రభాతవార్త:** తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయికి తెలియజేసిన ధీరుడు శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం అధ్యక్షులు భూతిపురం శేఖర్‌గౌడ్, అక్కంగారి శ్రీధర్‌గౌడ్‌లు అన్నారు. ఆదివారం కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. వరిగుంతం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం సమీపంలో నూతనంగా నిర్మించిన సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు భూతిపురం శేఖర్‌గౌడ్, అక్కంగారి శ్రీధర్‌గౌడ్‌లు మాట్లాడుతూ సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయికి తెలియజేసిన మహా గొప్పవ్యక్తి అని ఆయనచేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమం లో పీఏసీఎస్ చైర్మన్ చిన్నారం ప్రభాకర్, నాయకులు గోవర్ధన్, విఠల్, సాజిద్ ఖాన్, శ్రీనివాస్, పండరిగౌడ్, గోపాల్‌గౌడ్, జోగిపేట శేఖాగౌడ్, లక్ష్మయ్య, సత్యాగౌడ్, ఉపేందర్, ముత్యంగారి సంతోష్‌కుమార్, తుడుము రామకృష్ణయ్య, హరిచంద్, శ్రీనివాస్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన బిజెపి నాయకులు


నూతన ఎస్ఐని కలిసిన బిజెపి నాయకులు తదితరులు

**నర్సాపూర్ ఆగస్టు 18, ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణానికి నూతనంగా బదిలీ పై వచ్చిన ఎస్ఐ లింగం ను నర్సాపూర్ మండల , పట్టణ శాఖ తరపున బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు, ఈసందర్భంగా నూతన ఎస్ఐ లింగం ను వారు శుభాకాంక్షలు తెలియజేసి శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేశ్,బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్, జనరల్ సెక్రటరీ పూణే శ్రీకాంత్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**వెల్దుర్తి, ఆగస్టు18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో ఆదివారం ఉజ్జయిని మహంకాళి అమ్మవారు, గ్రామ దేవతలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా గ్రామంలో నిర్వహించే అమ్మవార్ల జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి


మెదక్‌ల మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న గౌడ సంఘం నాయకులు


జహీరాబాద్‌లో...


నర్సాపూర్‌లో...

# సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ఘన నివాళులు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 18 ప్రభాతవార్త:** సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి ఉత్సవాలను భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1650 ఆగస్టు 18న కిలాషాపూర్‌లో జన్మించిన పాపన్నగౌడ్ స్నేహితులను హతమార్చడానికి ప్రయత్నం చేసిన తురక సైన్యంపై దండెత్తడం, అప్పటి నుంచి ప్రారంభించి తన స్నేహితులతో మూడువేల గెరిల్లా సైన్యాన్ని తయారు చేసుకొని దండెత్తిన తెలంగాణ వీరుడు పాపన్నగౌడ్ అని గడ్డం కాశీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి బహుజనవీరుడు, బహుజన చక్రవర్తిగా గెరిల్లా యుద్ధ వ్యూహంతో శత్రువులను తరిమి కొట్టిన యుద్ధవీరుడు గోల్కొండను స్వాధీనం చేసుకొని సాటిలేని యుద్ధం నైపుణ్యంతో మొఘలులను ఎదురించిన ధీరుడు, కుల వృత్తులను ఏకం చేసిన గొప్ప ఆదర్శ వ్యక్తి, దొరల అరాచకాలు మొదలైన దౌర్జన్యాలను ఎదిరించి పోరాడిన స్ఫూర్తి ప్రధాత, తెలంగాణ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న క్రూరమైన మొఘలులు, తురుష్క పాలకులకు వ్యతిరేకంగా పోరాడి పరాక్రమవంతునిగా తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన ధీశాలి సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లండన్‌లో ఉన్న కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో పాపన్నగౌడ్ మహారాజ్ చరిత్రపై అధ్యయనం చేయించి, పుస్తకాలను ముంద్రించి సర్ధార్ పాపన్న ముఖచిత్రంలో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ రెండు పుస్తకాల్లో ది న్యూ కేంబ్రిడ్జి హిస్టరీ ఆఫ్ ఇండియా, ది సోషల్ మిస్టరీ ఆఫ్ ది డెక్కన్ చరిత్రను ముద్రించినటువంటి బ్రిటిష్ ప్రభుత్వం లండన్‌లోని విక్టోరియా అండ్ అల్బర్ట్ మ్యూజియంలో సర్ధార్ పాపన్న మహారాజ్ శాశ్వత శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేసిందంటే అతని పరాక్రమము మన భావితరాలు ఒప్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బహుజన తొలి రాజ్యాధికార పోరాటయోధుడు పాపన్నగౌడ్ ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి బహుజనులను, దళితులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజుగా ప్రసిద్ధికెక్కిన పాపన్నగౌడ్ తెలంగాణలో కోటలను నిర్మించి ఢిల్లీ సుల్తానులను, మొఘలులను ఎదిరించిన వీరుడని, 17 శతాబ్దానికి బహుజన రాజుగా చరిత్ర పుటల్లోకి ఎక్కిన పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఘనమైనటువంటి నివాళులర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్. రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాష్‌గౌడ్, సాయాగౌడ్, ఓబీసీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజ్, జిల్లా కోశాధికారి బక్కవారి శివ, విఠలేష్, భూమాగౌడ్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** బహుజన రాజ్యాధికార యోధులు, మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించిన ధీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని, పాపన్నగౌడ్ ఆశయాల సాధనకు గౌడ కులస్థులు కృషి చేయాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు బాబాగౌడ్ అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని గౌడ కులస్థులు ఎల్లాపూర్ నుంచి మల్లంపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సర్వాయి పాపన్నగౌడ్ చేసిన త్యాగాలను సంఘం నాయకులు గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ విగ్రహం దాత డాక్టర్ వెంకటరమణను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రామగౌడ్, క్రిష్ణగౌడ్, నరేందర్ గౌడ్, ప్రవీణ్‌గౌడ్, భూమాగౌడ్, సాయిగౌడ్, ప్రసాద్‌గౌడ్, వెంకట్‌గౌడ్, అనిల్ గౌడ్, ఆయాగ్రామాల గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను జహీరాబాద్ తాలుకా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అల్గోల్ చౌరస్తా వద్ద సర్ధార్‌సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం స్థలం వద్ద వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మాణిక్‌ప్రభు గౌడ్, సంఘం సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, హనుమగౌడ్, విఠల్‌గౌడ్, నరేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో...**

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** పట్టణంలో ఆదివారం గుబ్బపు మచ్చేందర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గుబ్బపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్, తెలంగాణ ఆత్మ కమిటి డైరెక్టర్ అనుముల మారుతి, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్, కల్హేర్ మండల మాజీ ఎంపిపి అధ్యక్షులు గుబ్బపు సుశీల అంజయ్య, నారాయణఖేడ్ మాజీ జడ్పీటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, నమ్లిమేట్ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, గీత పారిశ్రామిక సంఘం తాలుకా డైరెక్టర్ శంకర్ గౌడ్, మున్సిపల్ 4వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీకాంత్, గుబ్బపు శ్రీనర సాయిలు, మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు , దుద్రరం మాజీ సర్పంచ్ ప్రభాకర్, కంగ్టి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గంగాం, మంగల్‌పేట్ నాయకులు పండరి తదితరులు హాజరై పాపన్నగౌడ్‌కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**నర్సాపూర్ మండలంలో...**

**నర్సాపూర్ అగస్టు 18. ప్రభాతవార్త :** పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి రోడ్డులోని పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ బహుజనుల అభివృద్ధికి సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన సేవలను వారు కొనియాడారు. పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలకు నర్సాపూర్ పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో గౌడ జనులు హాజరు కావడంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్య క్షులు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్, బిజెపి నాయకులు వాల్దస్ మల్లేష్‌గౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బిజెపి నాయకులు పాపగారి పెద్ద రమేశ్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు యాదాగౌడ్, సత్యనారాయణగౌడ్, అనిల్‌గౌడ్, రమేశ్‌గౌడ్, రామకృష్ణాగౌడ్, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, రవిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, విజయ్ గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సుధీర్‌గౌడ్, నర్సింహ్మాగౌడ్, వెంకటేశ్ గౌడ్, కిరణ్‌గౌడ్, గణేశ్‌గౌడ్, కృష్ణాగౌడ్,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అబ్దుల్ రహీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## నేటి యువకులకు ఆదర్శం అబ్దుల్ రహీం : సిఐ

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఫుట్‌బాల్ క్రీడాకారుడు సయ్యద్ అబ్దుల్ రహీంను నేటి యువకులు ఆదర్శంగా తీసుకోవాలని సీఐ వెంకటరాజాగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఫుట్‌బాల్ శిక్షకుడైన అబ్దుల్ రహీం జయంతి సందర్భంగా స్థానిక కళాశాల లో యువజ్యోతి ఫుట్‌బాల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాడ్ క్రీడల్లో ఫుట్‌బాల్‌లో రెండు సార్లు స్వర్ణపతకాలు సాధించిన గొప్ప క్రీడాకారుడు అని కొనియాడారు. ఇండియా ఫుట్బాల్ కోచ్‌గా తెలంగాణ హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ అబ్దుల్ రెహమాన్ తన జీవితాన్ని ఫుట్బాలన మైదానానికి అంకితం చేశారన్నారు. మెదక్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, యువజ్యోతి ఫుట్‌బాల్ అకాడమీ కోఆర్డినేటర్, కోచ్ బొంతల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచానికి ఫుట్‌బాల్ పాతదైనా, భారతదేశానికి తెలియని కాలంలో తెలంగాణ ప్రాంతానికే కాకుండా భారతేదేశానికే 1950లో కోచ్‌గా ఎంపి చేయబడి, ఒలంపిక్‌లో నాలుగో స్థానంకు, సెమీఫైనల్‌కు భారత టీంను తీసుకెళ్లిన ఘనత అబ్దుల్ రహీంది అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు బసన్నపల్లి మల్లేశంతో పాటు ఫుట్బాల్ క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల అందజేత

**మిరుదొడ్డి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీలో సర్వస్వం కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతున్న మిరుదొడ్డికి చెందిన బలిజ రమేష్ కుటుంబానికి సీనియర్ జర్నలిసుటన ర్యాకం నర్సింలు పుష్ప ఆదివారం నిత్యావసరసరుకులు అందజేశారు. పార్టీ లకు అతీతంగా రమేష్‌కు అండగా నిలువాలన్నారు. కాంగ్రెస్ నాయకులు రూ.వెయ్యి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల రాజేశం, చెన్నై భూపాల్‌గౌడ్, కుమార్, నర్సింలు,, సుదర్శన్ పాల్గొన్నారు.

## మైత్రి పౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**కొండపాక, ఆగస్టు 18, ప్రభాతవార్త :** చిన్ననాటి మిత్రుడు బొబ్బాయిపల్లి గ్రామానికి చెందిన దేశెటి స్వామి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడంతో అతడి కుటుంబ సభ్యులు పరామర్శించి మైత్రి ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. మృతుని మిత్రులు తెలిపిన వివరాలు. స్వామితో 10వ తరగతి క్లాస్‌మెట్స్ ఏర్పాటు చేసిన మైత్రి పౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబనికి రూ॥ 15 వేల అర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మైత్రి పౌండేషన్ అధ్యక్షుడు రిప్పల మాట్లాడుతూ మా చిన్ననాటి మిత్రున్ని కోల్పోవడం బాధకరంగా ఉందన్నారు.మేమంతా కలిసి ఏర్పాటు చేసిన మైత్రి పౌండేషన్ ద్వారా స్వామితో కలిసి ఎంతో మందికి అర్థిక సహాయం చేశామన్నారు. కాని ఇప్పుడ మా మిత్రుడికే పౌండేషన్ ద్వారా సహియం చేయడం బాధగా ఉందన్నారు. కొల వెంకటేష్, బోగుల శ్రీనివాస్, తూం మహెందర్, భౌపాల్, కనకయ్య, ప్రభాకర్, అకోక్, మహేష్, కుమార స్వామి, రాజు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

**కొమురవెల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** సిఎంఆర్ఎఫ్ పేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కొండ లిశ్వత్ మంజూరైనరూ.6500లు, పోసాన్‌పల్లి గ్రామానికి చెందిన బండపల్లి భవానికి మంజూరైన 14000వేలు, కూర మన్విత్‌కు మంజూరైన రూ.85000 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరికి కృషి చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌటె రవి, విరాట్ బాబు, ముత్యం నాగరాజు, చిగురుపల్లి రాజగౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే

**కొమురవెల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** చేర్యాల పట్టణానికి చెందిన తుంగ పవన్ తండ్రి తుంగ రామస్వామి విశ్రాంత ఎంఈవో ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆకునూర్ గ్రామంలో పవన్ కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు.

## ఎల్లమ్మ తల్లి చల్లంగ చూడు

**తొగుట, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఎల్లమ్మ తల్లి చల్లంగా చూడాలని.. వర్షాలు కురుపించి కరువు నుంచి కాపాడాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లిలో ఎల్లమ్మ దేవాలయంలో ఆయన ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరువు కాటకాలతో ప్రజలు తల్లాడిల్లుతున్నారని..వర్షాలు కురుపించి కాపాడాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కంది రాంరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు జీడిపల్లి రాంరెడ్డి,బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, దోమల కొము రయ్య, బోయిని శ్రీనివాస్, తగరం అశోక్, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, స్వామి రెడ్డి, ఎల్లయ్య, నరేందర్‌గౌడ్, కనకరాజు,స్వామిగౌడ్,రాంబాబు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన మాజీ ఎమ్మెల్యే

**మనూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాయికోడ్ గ్రామానికి చెందిన పి సౌజన్యకు 29వేల 500రూపాయల, శెల్గిర గ్రామానికి చెందిన శారదకు 25వేల రూపాయలను కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుకునేందుకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సిఎం ఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. కార్యక్రమంలో మండల తాజా మాజీ జడ్పీటిసి సభ్యులు నాగేందర్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుధాకర్, తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు రాజు, కో-ఆప్షన్ సభ్యులు లాయల్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు నగేష్ సేట్, నాయకులు మన్నాన్, ప్రశాంత్ సాగర్, ప్రమోద్‌గౌడ్, మహేందర్‌గౌడ్, ఎన్ఆర్ఐ రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలు

**బెజ్జంకి, ఆగస్టు 18,ప్రభాతవార్త:** ఆదివారం బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం సభ్యులు అంబేడ్కర్ చౌరస్తా వద్ద పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని కల్లెపల్లి గ్రామంలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జాతీయ పురస్కారం పొందిన లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వడ్లకొండ శ్రీనివాస్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


డ్రైపేజీ పనులను ప్రారంబిస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ తదితరులు

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**నర్సాపూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డు మారుతీ నగర్ కాలనీలో ఆదివారం నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ మేరకు ఈ మారుతీ నగర్‌కాలనీలో మురికి కాలువలు సక్రమంగా లేక పోవడంతో ఈ కాలనీ వాసులుఅనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కౌన్సిలర్ సునీతా బాల్‌రెడ్డి చొరవతో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ దృష్టికి సమస్యను తీసుకురాగా స్పందించిన ఆయన అండర్‌డ్రైనేజీ పనులను చేపట్టడం జరిగింది. ఈ మేరకు ఈ పనులను ఆయన చేతుల మీదుగా ప్రారంబించడం జరిగింది. ఈఅండర్ డ్రైపేజీ పనులు పూర్తయితే ఈ కాలనీ వాసులకు ఎంతో సౌకర్యం కలుగనుందని కాలనీ వాసులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నార్రు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు వార్డు కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డి, కాలనీ ప్రసిడెంట్ నరసింహ్మాగౌడ్, వెంకటేశ్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి రమేశ్, శ్రీను, బబ్లూ, వెంకటస్వామి , జగదీశ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక

-ఓటు హక్కును వినియోగించుకున్న రవీందర్


ఓటు హక్కును వినియోగించుకుంటున్న రవీందర్

**అమీన్‌పూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ పద్మాశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక సందర్భంగా ఆదివారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. పద్మాశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక సందర్భగా బీరంగూడ పద్మశాలి భవన్‌లో జరిగిన ఎన్నికల్లో పాల్గొని ఓటు వేసిన బీజేపీ రాష్ట్ర కార్యవ్గ సభ్యులు అడెల్లి రవీందర్ కుటుంబ సభ్యులు, తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పాపన్న విగ్రహాన్ని ట్యాండ్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి

**కొమురవెల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** సర్వార్ సర్వాయపాపన్న 374వ జయంతి వేడుకలను మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని రసూలాబాద్, ఐనాపూర్, కిష్టంపేట, గౌరాయిపల్లి, పోసాన్‌పల్లి, రాంసాగర్, గురువన్నపేట, మర్రిముచ్చాల తదితర గ్రామాలలో గౌడ జన హక్కుల పోరాట సమితి(మోకు దెబ్బ) సంఘం ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మండలాధ్యక్షుడు మెరుగు కృష్ణగౌడ్ మాట్లాడుతూ అనగారిన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేసి చరిత్ర కెక్కిన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం, మోకు దెబ్బ సంఘం ప్రతినిధులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వామిగౌడ్, నరసింహులుగౌడ్, కృష్ణగౌడ్, నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, గురువయ్యగౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, సత్తయ్య, ఉప్పలయ్య, నర్సింలుగౌడ్, బిక్షపతిగౌడ్, మహేష్, వెంకటేశం, ఎల్లయ్య , సుదర్శన్ పాల్గొన్నారు.


పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# నర్సాపూర్ పట్టణంలో రెండు రోజుల సంత

**నర్సాపూర్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలో అంగడి సంతను మార్చి పాత మార్కెట్‌లో కొనసాగించడం, అదేవిధంగా మంగళవారం, శుక్రవారాల్లో సంతను నిర్వహించడం పట్ల పాత మార్కెట్‌లోని వ్యాపారస్తులు ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అశోక్ గౌడ్‌ను, కౌన్సిలర్‌లను శాలూవాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో నర్సాపూర్‌పట్టణంలోని అంగడి సంత చిన్నచిన్ని గల్లీలో ఏర్పాటు చేయడం వల్ల జేబుదొంగలు, ఫోన్‌ల దొంగలతో ప్రజలు అనేక ఇబ్బందుల పడేవారని అన్నారు.ఈ మేరకు ఈ విషయం పై స్పందించిన మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ నర్సాపూర్ లో చిన్నగల్లీలో నిర్వహిస్తున్న అంగడి సంతను పాలక వర్గం ఆమోదంతో మార్చివేయడం జరిగిందని తెలిపారు. కొత్తగా ఈ అంగడి సంతను పాత మార్కెట్ లోనే పున: ప్రారంబించారు. ఈమేరకు శుక్రవారం సంత నర్సాపూర్ ఎస్‌బిఐ నుండి పోస్టాఫీస్ వరకు మంగళవారం సంత పోలీస్ స్టేషన్ నుండి పోస్టాఫీస్ వరకు మార్చబడిందన్నారు. దీంతో పాత మార్కెట్‌లోని వ్యాపారస్తులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు.నర్సాపూర్‌లో ఒకే రోజు శుక్రవారం అంగడి సంత ఉండటం వల్ల ప్రజలు తీసుకున్న కూరగాయలు కుళ్లిపోతున్నందున అంతేగాక నర్సాపూర్ పట్టణం విస్తరించడం వల్ల రెండు రోజుల అంగడి సంతను మంగళ, శుక్రవారాల్లో నిర్వహించడం జరిగింది. దీంతో పట్టణ ప్రజలు, వాపారస్తులు, పుర ప్రముఖులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు ఎన్నడు జరుగలేని ఈ అంగడిసంతను మార్చివేసి ప్రజలకు సౌకర్యం కల్పించిన మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌ను, పాలక వర్గమైన మున్సిపల్ కౌన్సిలర్లను నర్సాపూర్ పాత మార్కెట్ లోని వ్యాపారస్తులు శాలూవాలతో, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంబల్ల రాంచందర్, ఎరుకలి యాదగిరి, పంబళ్ల బిక్షపతి, మున్సిఫల్ మేనేజర్ మధుసూదన్, వ్యాపారస్తులు నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్‌లను సన్మానిస్తున్న వ్యాపారస్తులు తదితరులు